తూరుపు తెలతెల వారే వేళ. పిట్టల కల కూజిత రాగాలు వీనుల విందుగా వినిపిస్తున్నాయి. శీతాకాలపు చల్లదనానికి ఉదయ భానుడు కూడా తన దిన చర్యను ప్రారంభించటానికి ముందడుగు వేయలేక పోతున్నాడు.

విశాలమైన ఆ గదిలో జీరో కాండిల్ రెడ్ బల్బ్ రాత్రి నుంచీ ఎడతెరిపి లేకుండా వెలుగుతూ సొమ్మసిల్లి పోయినట్లు డిమ్ముగా వెలుగుతూనే వుంది.

డబుల్ కాట్ పై 'సుచిత్ర' నడుము ఒంపులో తల దాచుకొని వెచ్చదనాన్ని అనుభవిస్తున్న 'వినోద్' ప్రక్కకు తిరిగి 'సుచిత్ర'ను తన వక్షస్థలం మీదికి లాక్కున్నాడు కోరికగా.

శృంగార కథ

# అలకపాన్పు

## - ఎస్. రవి

"అబ్బ! మీ సరసాలిక చాల్లేగాని లేవండి! తెల్లవారింది! వెళ్లి ఇంటి పనుల్లో అత్తయ్యకు సాయపడాలి" వినోద్‌ను మరింత హత్తు కుంటూ అన్నది సుచిత్ర.

"నువ్వనేది కరెక్టేగానీ, నీ పొందు వీడి క్షణిక కాలమైనా వుండగలనాని అనుమానంగా వుంది ... అందుకే..." ఆమె బుగ్గ మీద మెత్తగా కొరుకుతూ అన్నాడు.

"అమ్మో! ఇంకొంచెం సేపు, ఇలాగే వుంటే రాత్రిలాగా మళ్లీ విజృంభించినా ఆశ్చర్యం లేదు" అని మనసులోనే అనుకుని, తటాలున మంచం మీది నుంచి లేచి విడిపోయిన జాకెట్ హుక్స్ పెట్టుకుని, మంచం మీద ముట్టలా పడి వున్న చీరను కట్టుకుని బెడ రూం నుంచి బయటకు వచ్చింది సుచిత్ర.

'వినోద్' ఒక గ్రామీణ బ్యాంకులో సీనియర్ క్లర్క్‌గా పని చేస్తున్నాడు. మంచి అందం అణకువ కలిగి వుండటమే కాక ఏ చెడు అలవాట్లూ లేని బుద్ధిమంతుడు కూడా. వినోద్ చిన్నతనంలోనే తండ్రి ఈ లోకం వీడి పోయాడు. వయస్సు పెరిగిన అమ్మతో ఇంకా ఇంటిపని, వంటపని చేయించటం ఇష్టం లేక దూరపు బంధువులమ్మాయి 'సుచిత్ర'ను పెళ్లి చేసుకున్నాడు. పెళ్లయి ముచ్చటగా మూడు నెలలు మాత్రమే అయినందున 'వినోద్' ఇంటి పట్టునున్న అస్తమానం భార్యతోనే గడుపుతుంటాడు. కొడుకు మనసునర్థం చేసుకున్న తల్లి కోడలు పిల్లకి పనులేం చెప్పకుండా వారిద్దర్నీ వీలయినంత ఏకాంతంగా వుంచుతుండేది.

"సుచీ! నేను స్నానానికి వెళుతున్నా గానీ టవల్ పట్టుకురా!" బాత్ రూముకేసి నడుస్తూ అన్నాడు వినోద్.

"ఆ! ఇదిగో వస్తున్నానండీ!" రెండు నిముషాల్లో టవల్‌తో ప్రత్యక్షమయ్యింది సుచిత్ర.

"నువ్వు కూడా రారాదు! ఇద్దరం కలసి స్నానం చేద్దాం!" చిలిపిగా నవ్వుతూ అన్నాడు టవల్ అందుకుంటూ.

"ఛ! సిగ్గు లేదూ!" రవ్వంత కోపం ప్రదర్శించి ముసిముసిగా నవ్వుతూ అక్కణ్ణించి వెళ్లింది సుచిత్ర.

హుషారుగా స్నానం ముగించి, లాల్చీ, పైజామా వేసుకుని డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నాడు వినోద్.

భార్య వడ్డించిన వేడి వేడి టిఫిన్ తిని, కాఫీ సిప్ చేస్తుండగా— "ఇదిగోండి డబ్బులు, బజారుకెళ్లి కూరగాయలు పట్టుకురండి" ఒక సంచీతో పాటు, డబ్బులు ఇస్తూ అన్నది సుచిత్ర.

"ఏం కూరగాయలు పట్టుకురాను?"

"మీ ఇష్టం వచ్చినవి తెండి!"

"అయితే నాకు కాబేజీ అంటే ఇష్టం. వాటినో రెండింటిని పట్టుకు రామంటావా?"

"కాబేజీ రెండెందుకండీ?"

"ఓ! సారీ రెండు ఎక్కువవుతాయ గదూ! నాలుక కర్చుకుంటూ అన్నాడు.

భర్త మాటల్లోని అంతరర్థాన్ని గ్రహించిన సుచిత్ర సిగ్గు ముంచుకొచ్చి, బుగ్గలు కందియాయి. అయినా ఏమీ ఎరుగనట్టు "సర్లే— గానీ తొందరగా పట్టుకు రండి, లేకుంటే మీకే ఆలస్యం అవుతుంది" అని చెప్పి అక్కణ్ణించి వెళ్లింది.

డబ్బు జేబులో వేసుకుని, సంచి పట్టుకుని బజారుకేసి నడిచాడు వినోద్.

"అమ్మా సుచిత్రా! నేనలా పక్కింటి జయమ్మ గారింటికెళ్లి వస్తాను గానీ పొయ్యి మీద వేడినీళ్లు దించి అన్నానికి ఎసరు పెట్టు" అని అత్తగారు బయటకు వెళ్లింది.

మరో పావుగంట తరువాత అత్తగారు చెప్పినట్లు పొయ్యి మీద వేడినీళ్ళు దించి, వంట పాత్రలో పోయటాన్కి బాత్ రూంలో కెళ్లింది సుచిత్ర.

రెండు నిముషాల్లో ఒంటి మీద బట్టలన్నీ ఒక్కొక్కటి విప్పి బాత్ రూము గోడపైన వేసింది.

చలాకీగా కూరగాయలు పట్టుకుని ఇంట్లోకి అడుగు పెట్టిన వినోద్ "సుచీ! సుచీ" అని రెండు సార్లు పిలిచాడు. బదులు పలకపోవటంతో, "అమ్మ కూడా లేదే! అత్తా కోడళ్లిద్దరూ ఎటు వెళ్ళింటారబ్బా!" అని మనసులోనే అనుకుంటూ తను తెచ్చిన కూరగాయల్ని ఒక బల్ల మీద గుమ్మరిస్తుంటే వినోద్ చెవులకి గాజుల శబ్దం వినిపించటంతో బాత్ రూము వైపుకు చూశాడు. బాత్ రూం గోడ మీద చీర, జాకెట్, లంగా... వగైరా కనిపించటంతో లోపల 'సుచిత్ర' స్నానం చేస్తున్నట్లు గ్రహించాడు. ఆ క్షణంలో వినోద్ ఒంట్లో ఒక్కసారిగా కోరికల సెగలు ఉవ్వెత్తున లేచాయి. ఒక్కసారి చుట్టూ కలియ చూసి ఎవ్వరూ లేరని నిర్ధారించుకుని అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్లి బాత్ రూం తలుపును నెమ్మదిగా బయటకు లాగాడు.

హాయిగా, ఆద మరుపుగా కూనిరాగాలు

తీస్తూ సుతిమెత్తగా ఎర్ర గులాబీ రంగులో వున్న తన శరీరాన్ని సబ్బుతో మృదువుగా రుద్దుకుంటున్నది. ఆమె తన ధ్యాసలో తానుండటం వల్ల వినోద్ బాత్ రూము తలుపు తెరచి తన అందాలను కళ్లతోనే జుర్రుకుంటున్న సంగతి గ్రహించలేకపోయింది.

పసిడానిమ్మ పండు రంగులో నిగనిగలాడుతున్నదామె శరీరం. పల్చటి పొట్ట, చంద్రవంకలు పడ్డ నడుము, లోతయిన బొడ్డు, మగతనాన్ని ఛాలెంజ్ చేసేవిధంగా బలిష్టంగావున్న తొడలు, నోరూరించే బిగుతైన వక్షస్థలం, గుండ్రటి భుజాలు, సంపంగి ముక్కు, పనసతొనల్లాంటి పెదవులు, కలలుగనే అరమోడ్పు కనులు... 'వినోద్'కి ఒక్కసారిగా శ్వాస ఆగినంత పనయ్యింది.

''ఆహా! ఈ జగదేకసుందరి నా అర్ధాంగేనా?'' అన్న అనుమానం కూడా అతని మెదడులో మెదలకపోలేదు. రేఖా చిత్రంగా కనిపిస్తున్న ఆమె శరీరంలోని ప్రతి భాగాన్ని గుచ్చి గుచ్చి చూస్తూ, అదుపు తప్పుతున్న తన గుండె వేగాన్ని సముదాయించుకుని, 'సువీ!' అన్నాడు మైకంగా.

ఆ మాటలు విన్న సుచిత్ర పిడుగు పడినట్లు ఉలిక్కి పడి గభాలున గోడ మీద టవల్ లాగి అడ్డం పెట్టుకుని— ''ఛీ! ఇక్కణ్ణించి వెళ్ళిపోయండి! మీరింత కామంతో కొట్టుమిట్టాడుతున్నారని ఊహించలేదు!'' గట్టిగా పౌరుషంగా గర్జించింది.

సుచిత్ర మాటలకు ఎర్రటి నిప్పుల మీద చల్లటి నీరు చల్లినట్లుగా అయిపోయి, తల వంచుకుని అక్కణ్ణించి బయటకు నడిచాడు వినోద్.

మరో ఐదు నిముషాల్లో స్నానం ముగించానని పించుకుని బట్టలు కట్టుకుని, వీర కుచ్చీళ్లు మడుచుకుంటూ బయటకు వచ్చింది సుచిత్ర.

''అత్తయ్యా! నువ్వెపుడొచ్చావు? మీ అబ్బాయేరి?'' ఎదురు పడిన అత్తగార్ని అడిగింది.

''నేనిపుడే వచ్చానమ్మా! అబ్బాయి బ్యాంకు కెళ్లాడు. నీకు చెప్పమని చెప్పాడు'' తన పనిలో తాను నిమగ్నమవుతూ చెప్పింది అత్తగారు.

ప్రతిరోజూ తనకు ముద్దివ్వనిదే బ్యాంకుకు వెళ్లరు. అలాంటి ఈ రోజు కనీసం మాట మాత్రమయినా తనకు చెప్పకుండా వెళ్లారంటే అందుక్కారణం బహుశా ఇందాక బాత్ రూములో జరిగిన సంఘటనే అయివుంటుందని గ్రహించింది సుచిత్ర.

● ● ● ●

సాయంత్రం ఐదు గంటలవుతున్నది టైము. వాలు కుర్చీలో కూర్చొని సుచిత్ర వారపత్రిక చూస్తున్నది. కానీ తన ఆలోచనలు మాత్రం భర్త 'వినోద్' పైనే కేంద్రీకృతమై ఉన్నాయి.

''వినోద్ చాలా మంచి వ్యక్తి. ఆ సంగతి పెళ్లి కాక ముందు, అయిన తరువాత తెలుసు. తనను పెళ్లయిన దగ్గర్నుంచీ ప్రేమగా, ముద్దుగా చూసుకుంటూ వస్తున్నాడు. వీలయినపుడల్లా సినిమాలకీ, షికార్లకి తీసుకెళుతున్నాడు. అడిగిన వన్నీ కొనిపెడుతున్నాడు. అలాంటి వ్యక్తి భర్తగా లభించినందుకు తనెంతో ఆనంద పడాలి. కానీ ... కానీ ఉదయం తను చేసిన నిర్వాకం ఏమిటి? ఆవేశపడి బాత్ రూంలోనికొచ్చిన అతన్ని ఛీదరించటమే గాక, పరుష మైన పద జాలంతో



## నిర్మాత భార్య కౌగిట్లో అయూబ్

'మషూక్' చిత్ర హీరో, దిలీప్ కుమార్ మేనల్లుడు అయిన అయూబ్‌ఖాన్ ఆ చిత్ర నిర్మాతల్లో ఒకడైన మరూఫ్ మిర్జా (మిర్జా బ్రదర్స్ అనే రచయితల్లో ఒకడు) భార్య సైరాతో గత ఆరు నెల్లుగా 'కలిసి' మెలిసి వుంటున్నాడుట! అయూబ్, సైరాలు బెడ్‌రూమ్‌లో రెడ్ హాండెడ్‌గా దొరికిపోయారు. 'అయూబ్ అంకుల్, సైరా ఆంటీలు ఇద్దరూ ఒకరినొకరు కౌగిలించుకుని పడుకున్నారు' అని మరూఫ్ మిర్జా అన్న కూతురు హాపీగా వాటి చెబుతోంది.



అతన్ని ధూషించాను. అయినా తాను స్నానం చేస్తున్నపుడొచ్చి చూసింది పరాయి మగాడు గాదుగా... కట్టుకున్న భర్తే గదా!... ఛ! నేనన్న మాటలకు ఆయన ఎంతగా బాధపడుతున్నారో ... మధ్యాహ్నం భోజనానిక్కి గూడా రాలేదు. ఆయన ఉపవాసం వుంటానిక్కి కారణం నేనే. రాత్రికయినా భోం చేస్తారో లేదో!'' అనుకుంటూ తనలో తాను మదన పడసాగింది సుచిత్ర.

''అమ్మా! సుచిత్రా!'' అత్తగారి కేక విని, కళ్ల వెంట కారుతున్న కన్నీటి బొట్లను పవిట కొంగుతో తుడుచుకుని వెళ్లి టీ తయారు చేసి అత్తగారికో కప్పు ఇచ్చి తనో కప్పు త్రాగింది.

మరి కాసేపట్లో క్రమంగా చీకట్లు అలముకున్నాయి. సుచిత్ర భర్త రాకకోసం ఎన్నడూ ఎదురు చూడనంతగా వేయి కళ్లతో ఎదురు చూడసాగింది. సమయం ఆరున్నర అవుతున్నదనగా 'వినోద్' ఇంట్లోకి అడుగు పెట్టాడు.

''ఏంట్రా చాలా నీరసంగా కనిపిస్తున్నావు! మధ్యాహ్నం భోజనానిక్కి కూడా రాలేదు?'' అడిగింది తల్లి.

''మరేం లేదమ్మా! కొద్దిగా తల నొప్పిగా వుందంతే!'' జవాబిచ్చాడు వినోద్ అక్కడున్న కుర్చీలో కూర్చుంటూ.

సుచిత్ర పొగలు గక్కుతున్న వేడి వేడి 'టీ' కప్పు అందిస్తే వంచిన తల లేపకుండా 'సిప్' చేస్తున్నాడు.

రోజా మన్మథ బాణాలు విసురుతూ, తన కళ్లలోకే సూటిగా చూస్తూ 'టీ' త్రాగే తన 'భర్త' ఈ రోజెలా ఎందుకు తన ముఖం వాటేసుకుంటున్నాడో, దానిగ్గల కారణం ఏమిటో ఊహించింది.

వినోద్ 'టీ' త్రాగి, వేడి నీటి స్నానం చేసి, సుచిత్ర భోజనం వడ్డించగా కాస్త తిని బెడ్‌రూంలో కెళ్లి పడుకుని దీర్ఘంగా ఏవో ఆలోచిస్తున్నాడు.

అప్పటికి బాగా పొద్దుకూకి సమయం ఏడు గంటలు దాటింది. శీతాకాలం కావటాన చలి ఎముకలు కొరుకుతూ తన ప్రతాపాన్ని చూపిస్తున్నది.

అత్తా కోడళ్లు కలిసి భోజనం చేశారు. సుచిత్ర కూడా సరిగా భోం చేయనందుకు అత్తగారిక్కి అనుమానం కలుగక పోలేదు. కానీ తన అనుమానాన్ని బయటకు వెళ్లగక్క లేదు. ''మొగుడు పెళ్లాల మధ్య చిన్న చిన్న గొడవలు వుండక పోవు'' అని సరిపెట్టుకున్నది.

అత్తగారికి మంచం మీద పక్కేసి, ఆవిడ పడుకున్నాక తలుపులు బిగించి భర్త వున్న పడగ్గదిలోనిక్కి వచ్చింది సుచిత్ర.

వినోద్ మౌనంగా, దీర్ఘంగా ఏవో ఆలోచిస్తూ వున్నాడు. తన రాకను గమనించి గూడా తనను పట్టించుకోనందుకు సుచిత్రకు కళ్ల వెంబడి అప్రయత్నంగా కన్నీటి బొట్లు జలజలా రాలి ఏడుపొచ్చినంత పనయ్యింది. అయినా తమాయించుకుని మంచంపై భర్త తల ప్రక్కన కూర్చుని 'నన్ను క్షమించండి''అని భోరున ఏడ్చింది

ఆలోచనలో వున్న వినోద్ త్రుళ్లి పడిలేచి, ''సుచీ! ఏంటి? ఎందుకు ఏడుస్తున్నావ్?'' తలపై చేయి వేసి లాలనగా అడిగాడు.

''నేను పాపాత్మురాలినండీ! మీరు నన్నెంతో ప్రేమగా చూసుకుంటున్నా గానీ, మీ మనస్సునర్థం చేసుకోకుండా ఉదయం మీ మీద మండి పడటమే కాక పరుషమైన పదజాలంతో మీ మనస్సు నొప్పించాను! నన్ను క్షమించండి!'' ఎక్కెక్కి ఏడుస్తూ చెప్పింది.

''ఛ! మనిద్దరి మధ్య క్షమాపణ లేమిటి చెప్పు. అయినా ఉదయం జరిగిన సంఘటనలో పూర్తి తప్పు నాదే! నిన్ను ఆ సమయంలో చూసి నన్ను నేను మరచిపోయి, ఎవరయినా వస్తారేమో అన్న ఆలోచన లేకుండా ఆవేశపడి అలా ప్రవర్తించాను. అందుకే నువ్వే నన్ను క్షమించాలి!'' ఆమె నుదుటి మీద ముద్దు పెట్టుకుంటూ అన్నాడు.

''అయితే నా మీద మీకెటువంటి కోపం

సుచిత్ర భర్త రాకకోసం ఎన్నడూ ఎదురు చూడనంతగా వేయి కళ్ళతో ఎదురు చూడసాగింది. ఆరున్నర అవుతుండగా వినోద్ ఇంట్లోకి అడుగు పెట్టాడు.

## రొమాంటిక్— ట్రీ

1938లో ఓ పదహారేళ్ల అల్లరి అమ్మాయి ఓ ప్రేమలేఖ రాసి దాన్ని ఓ చెట్టు తొర్రలో పడేసి ఆ సంగతి మర్చిపోయిందిట. సరదాగా ఆ చెట్టు తొర్రలో చెయ్యి పెట్టిన ఓ కుర్రాడు ఆ లేఖ చదివి దంగైపోయి, ఆ అమ్మాయితో కలం స్నేహం చేసి, తర్వాత పెళ్లి చేసుకున్నాట్ట. అలా మొదలైంది ఆ చెట్టు కథ. మీకు ప్రేమ వివాహం చేసుకోవాలనుంటే...

గ్రూప్ ట్రీ
డొడవ్ కడ్,
డి. 24, వి. యూటిన్, ఈస్ట్ జర్మని అన్న చిరునామాకి రాస్తే అది తిన్నగా వెళ్లి ఆ చెట్టు తొర్రలో పడుతుంది. పోస్ట్‌మెన్ రోజూ దాదాపు 800 వందల ఉత్తరాలు ఈ చెట్టు తొర్రలో వేసిపోతుంటాడు. ఈ చెట్టు ద్వారా అమ్మాయిలు, అబ్బాయిలు స్నేహితులను వెతుక్కొని, ప్రేమించి పెళ్లి చేసుకుంటారు. ఈ చెట్టుకి 600 ఏళ్ళు. ఇలాంటి రొమాంటిక్ ట్రీ మన దేశంలో కూడా ఒకటుంటే మనకి వరకట్నాం బాధ తప్పుతుందేమో.

— గొల్లపూడి శైలజ.

## సల్మాన్ వందిమాగధులు



సల్మాన్‌ఖాన్ తను నటించే ప్రతీ సినిమాకి 50 లక్షల రెమ్యూనరేషన్ డిమాండు చేస్తున్నాడు. అంతవరకు బాగానే వుంది. కానీ, అవుట్ డోర్ షూటింగ్‌లకి వెళ్ళినపుడు అతని వెంట కనీసం పదిమంది వరకు వందిమాగధులు ఉంటారు. వీళ్ళంద రికీ కూడా సల్మాన్‌తో పాటు ఫైవ్‌స్టార్ మర్యాదలు జరగాల్సిందే! అసలుకన్నా ఈ అదనపు ఖర్చే ఎక్కువవుతోందని నిర్మాతలు నెత్తినోరు బాదుకుంటున్నారు!

లేదుగా?''

''లేదంటే లేదు'' అన్నాడు ఆమెను తన బిగి కౌగిలో బంధిస్తూ.

ఏడ్పుమాని ఆమె అతడిని మరింత గట్టిగా పెనవేసుకున్నది. మరి కొద్ది క్షణాల్లో వారిద్దరూ తమను తాము మరచిపోయి శృంగార సామ్రాజ్యాన్ని ఏలటాన్కి సంసిద్ధులయ్యారు.

వినోద్ విన్నగా, సుతిమెత్తగా సుచిత్ర చీరను విప్పి కింద పడేశాడు. ఆ తర్వాత జాకెట్, బ్రాసరీ... లంగా... తనే విప్పి ప్రక్కన పడేసి నగ్నంగా మంచం మీద పడుకున్నది సుచిత్ర.

ఆమెనా భంగిమలో చూసిన 'వినోద్' మరింత రెచ్చిపోయి ఆవిడ కాళ్ళ మొదలు తల వరకూ ముంబింమతుంటే ఆమె పరవశించి పోతూ అతని ముఖ భాగాన్ని తన ఎత్తయిన గుండెల మీదకి లాక్కుని గట్టిగా హత్తుకోసాగింది. వారిద్దరూ ఏదో లిపిలేని భాషలో ఏవో మాట్లాడుకుంటూనే వున్నారు మత్తుమత్తుగా.

భార్య సహకారాన్కి మనస్సులోనే ఆమెను మెచ్చుకుంటూ మరింత ఉత్సాహంగా, ఉద్రేకంగా ఆవిడలో యుద్ధం చేస్తున్నాడు.

అలా ఇరువురి మధ్య చాలా సేపు జరిగిన 'సమరం'లో ఇద్దరూ విజేతలే. దాంతో వారిద్దరి మధ్యన వున్న మనస్పర్థలు పీగిపోయాయి.


ఆదివారం

# షేర్ మార్కెట్

బంగారం, భూములు
కొని అమ్మడం
నిన్నటి వ్యాపారం
కంపెనీ షేర్లు, డిబెంచర్లు
నేటి వ్యాపారం
ఉద్యోగులు, వ్యాపారులు
డాక్టర్లు, లాయర్లు
ఇంజనీర్లు చివరకు విద్యార్థులు
ఒకరేమిటి అందరి దృష్టి ఇప్పుడు
షేర్ మార్కెట్ పైనే!
ఏ కంపెనీ షేర్లు కొనాలి?
ఏ కంపెనీ షేర్లు మంచివి?
ఏ షేర్లు ఎప్పుడు జారీ అవుతున్నాయి?
ఈ విషయాలు పెట్టుబడి దారులకు
తెలిస్తేనే లాభాలు!
అందుకే,
పాఠకుల కోసం 'ఆదివారం'
వారం వారం షేర్ మార్కెట్‌పై
సమగ్ర సమాచారం అందిస్తోంది
తప్పక చదవండి.

ఆదివారం షేర్ మార్కెట్